



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 28 జూన్ 2025


## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




మిగతా 5లో

## అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

– ఆరు ట్రిప్పర్లను సీజ్ చేసిన తహసిల్దార్




మిగతా 4లో

## అర్హులైన నిరుపేద లందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు



- ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే జిల్లాలో సమర్థవతంగా నిర్వహించాలి..
- కమలాపూర్ లో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



మిగతా 5లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




మిగతా 8లో


## బొల్లారంలో అంగరంగ వైభవంగా పూరి జగన్నాథుడి రథయాత్ర



- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వేల సంఖ్యలో తరలివచ్చిన ఒరిస్సా వాసులు, జగన్నాథుడి భక్తులు
- అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మిగతా 4లో

## సిండికేట్ ముసుగులో జోరుగా మట్టి మాఫియా



మిగతా 8లో

# నూతన కమిషనర్ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ నూతన కమిషనర్'గా బి.కిషన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన రాకపై సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని నాయకులు చంద్రారెడ్డి కమిషనర్'తో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఆర్.ఓ టీ నర్సింలు, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, మున్సిపల్ నాయకులు రమణయ్య, చక్రపాణి, యువజన నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ రథయాత్రలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో గల పూరి జగన్నాథ్ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా స్వామివార్లను మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి పూరి జగన్నాథుడి రథయాత్రలో పాల్గొన్నారు. జై జగన్నాథ్ నినాదాలతో వీధులన్నీ మార్మోగిపోయాయి. అంగరంగ వైభవంగా మున్సిపల్ వీధుల్లో నిర్వహించిన రథయాత్రలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు రమణయ్య, చక్రపాణి, కార్మిక నాయకులు లక్మన్, ఉద్యానంద్, తీవారీ, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్ జేన, ఆలయ అర్చకులు పరేష్, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ నూతన కమిషనర్'గా బి.కిషన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిన్నారం మాజీ జెడ్పిటిసి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ ని సన్మానించారు. ఆయన రాకపై సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని నాయకులు బాల్ రెడ్డి కమిషనర్'తో తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఓ టి.నర్సింలు, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ , బీరప్ప యాదవ్, ప్రభు, సతీష్, మాజీ ఎంపిటిసి యాదగిరి, నాయకులు బి. జైపాల్ రెడ్డి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్, సేవారత్న అవార్డుల ధరఖాస్తులకు ఆహ్వానం



కొండాపూర్ మేజర్ న్యూస్ : అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మహాత్మ జ్యోతిరావుపూలె, డా॥ బి. ఆర్. అంబేద్కర్, ఎ.పి.జె. అబ్దుల్ కలాం సేవారత్న, సాహిత్యరత్న, ఉత్తమ-సర్పంచ్, విద్యారత్న, ఉమెన్ లీడర్షిప్ అవార్డుల స్వీకరణకు గాను... బహుజన సాహిత్య అకాడమి (BSA) సంగారెడ్డి జిల్లా కమిటి వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18వ నేషనల్ కాన్ఫరెన్స్ ఈ అవార్డులను అందజేస్తారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిలో నిర్వహించే ఈ కాన్ఫరెన్సుకు సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు మరియు పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్సుకు హాజరవుతారని తెలియజేశారు. ఒక రోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్లో మార్నింగ్ సెషన్లో సౌత్ ఇండియాలో ఎస్.సి, ఎస్.టి., బి.సి & మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు, ఆఫ్టర్ నూన్ సెషన్లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. ఈ అవార్డులకు ఎస్.సి. ఎస్.టి, బి.సి. & మైనారిటీలతో పాటుగ పూలే, అంబేద్కర్ సిద్ధాంత బావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా దరఖాస్తు చేయవచ్చును. అదే విధంగా సమాజిక ఉద్యమ కారులు, సంఘసేవకులు, కవులు, రచయితలు, గాయకులు, ఈ దరఖాస్తులకు అర్హులవుతారు. ఈ బహుజన సాహిత్య అకాడమికి జాతీయ అధ్యక్షులుగా నల్లా రాధాకృష్ణ బాధ్యత నిర్వహిస్తున్నారనీ స్రామాట్ గోవర్ధన్ తెలిపారు.

## సంగారెడ్డిలో భక్తిశ్రద్ధలతో జగన్నాథ రథయాత్ర



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణం శుక్రవారం ఉదయం ఆధ్యాత్మికతతో మార్మోగింది. జగన్నాథుని రథాన్ని చూడటానికి, లాగేందుకు, భజనలు పాడేందుకు వందలాది మంది భక్తులు వీధుల్లోకి తరలివచ్చారు. ఇస్కాన్ ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర న్యూ బస్టాండ్ నుంచి పిఎస్ఆర్ గార్డెన్ వరకూ ఘనంగా సాగింది. భక్తులు హరినామ సంకీర్తన చేస్తూ, పూలతో అలంకరించిన రథాన్ని ఉత్సాహంగా లాగారు. చిన్నపిల్లలు నుంచి వృద్ధుల వరకూ అందరూ ఈ రథయాత్రలో పాల్గొంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, వెంకన్న, చక్రి, నాగరాజు గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. అలాగే పుర ప్రముఖులు, ఇస్కాన్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఈ యాత్రను చూసి మంత్రముగ్ధులయ్యారు. రథయాత్ర ముగిసిన అనంతరం ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది.

## పరిశుద్ధ కార్మికుల ముందస్తు అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెక్రటరియేట్ వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# హోమ్‌కేర్ నర్సులకు ఉచిత శిక్షణ

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్: జిల్లాలోని నిరుద్యోగ యువతకు హోమ్‌కేర్‌లో నర్సింగ్ అసిస్టెంట్‌గా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెడ్‌వాన్, కేర్ విద్యా అకాడమీ సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. గురువారం మెడ్‌వాన్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి నెలా 30 మందికి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందులో మొదటి నెల తరగతి గది శిక్షణగా, తదుపరి రెండు నెలలు ఆన్-జాబ్ ట్రైనింగ్ (ఒజెటి)గా నిర్వహించబడతాయి. ట్రైనింగ్ సమయంలో అభ్యర్థులకు నెలకు ₹10,000 స్టైఫండ్, శిక్షణ అనంతరం నెలకు ₹17,000 వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాం. హాస్టల్, భోజన సదుపాయాలూ ఉచితంగా ఉంటాయి" అని వివరించారు.

ఈ శిక్షణకు 8వ తరగతి ఉత్తీర్ణులు లేదా చదువు మానేసినవారు, అలాగే ఇంటర్/డిగ్రీ చదువుతున్న లేదా మానేసినవారు అర్హులు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఈ యువతను లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఎంపిక చేశామని, వృద్ధుల సంరక్షణలో యువత పాత్రను పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన SEAG సహకారం అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లైఫ్ సర్కిల్ ప్రతినిధి మధుకర్ మాట్లాడుతూ "ఆరోగ్య సేవల్లో సామాజిక ప్రభావం కలిగించే విధంగా శిక్షణను రూపొందించాం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మెడ్‌వాన్ కోఆర్డినేటర్లు సమీర్, స్వప్న, అబ్దుల్ పాల్గొన్నారు. తొలి విడతలో ఎంపికైన 30 మంది అభ్యర్థులను చందానగర్ ట్రైనింగ్ సెంటర్‌కు పంపారు.

## అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి : సిడిపిఓ చంద్రకళ





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ గ్రామం లో బాల మేళా జరిగింది...రెండున్నర నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కి పంపాలి అని, మన అంగన్వాడీలో నాణ్యమైన విద్య పోషకహారం అందిస్తాము.. ప్రైవేట్ స్కూల్ కు పిల్లలను పంపవద్దు అని, అవగాహనా కలిగించారు... పేరెంట్స్ తో ఆటలు ఆడించారు... బ్రెయిన్ డేవాలప్మెంట్ గురించి వివరించారు సిడిపిఓ చంద్రకళ సూపెర్వైసర్ శ్యామల పాల్గొన్నారు.

### నూతన కమిషనర్ను సన్మానించిన బొల్లారం పరిశ్రమల అధ్యక్షుడు, థర్మల్ సిస్టం డైరెక్టర్ ఆనంద్ రావు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ నూతన కమిషనర్'గా బి.కిషన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిశ్రమల అధ్యక్షుడు, థర్మల్ సిస్టం డైరెక్టర్ ఆనంద్ రావు, పరిశ్రమల వైస్ ప్రెసిడెంట్ రాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ ని సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ కి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో పరిశ్రమల తరఫున తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ఆనంద్ రావు కమిషనర్'తో తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళ

**- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఇది సువర్ణ అవకాశం : బీకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్.**

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మెగా జాబ్ మేళా నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల యువతీ యువకులకు మెగా జాబ్ మేల ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నటువంటి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహృదయానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. గత ఎన్నికల్లో ఓటమి ఎరిగిన కానీ ఓటమిరిగిన నుండి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం పట్ల యువకుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఒక గొప్ప ఆలోచనతో ముందుకు వస్తున్న మన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కలల స్వప్నమే ఈ మెగా జాబ్ మేళా ఇట్టి అవకాశాన్ని కొల్చారం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని ప్రతి నిరుద్యోగి భవిష్యత్తులో మరింత ముందుకు ఎదగాలని మంచి ఆలోచనలతో చేసినటువంటి ార్యక్రమాన్ని అందరు కూడా స్వాగతించాలని అధిక సంఖ్యలో కొల్చారం మండలం నుండి నిరుద్యోగ యువతీ యువకులు 29 జూన్ ఆదివారం నాడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5



గంటల వరకు సాయి కృష్ణ గార్డెన్ నర్సాపూర్ లో జరగబోయే మెగా జాబ్ మేళలో సుమారుగా 60కంపెనీలతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ వేళలో 1000 ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకున్న సంకల్పాన్ని విజయవంతం చేసి నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులు తలెత్తుకొని తిరిగే విధంగా అందరం కూడా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తమ తమ గ్రామాల నుండి యువతీ యు-ంవకులను మోటివేషన్ చేసి అట్టి నర్సాపూర్లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనే విధంగా చేయాల్సిందిగా పేరుపేరునా అందర్నీ వేడుకుంటూ ఇట్టి సువర్ణ అవకాశాన్ని చేజారకుండా కొల్చారం మండలంలోని నిరుద్యోగులు అందరు సద్వినియం చేసుకోవాల్సిందిగకాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

# పీంప్పడ్ పల్లి గ్రామానికి కొత్త బస్సు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పింప్పడ్ పల్లి గ్రామానికి జహీరాబాద్ నుండి పింప్పడ్ పల్లి గ్రామానికి నడిపే ఆర్టీసీ బస్సు కొత్త బస్సు కేటాయించినందుకు గాను జహీరాబాద్ డిపో మేనేజర్ స్వామి గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు పింప్పాడ్ పల్లి ప్రజలు, అలాగే ప్రతి రోజు పింప్పాడ్ పల్లి గ్రామానికి సర్వీస్ ని నడిపే డ్రైవర్ వినోదయ్య ను మరియు కండక్టర్ హన్మంతు ను గ్రామ ప్రజలు నాయకులు పాల్గొని మాజీ సర్పంచ్ అమృత్ పటేల్ మరియు గ్రామ పెద్దలు వెంకట్ పటేల్ మరియు సంజీవయ్య ఇతర గ్రామ సభ్యులు సన్మానించడం జరిగింది,



అలాగే నైట్ అవుట్ సర్వీస్ ను కూడా నడపాలని విన్నవిం చుకున్నారు.


## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ప్రధాన కమీషనరు భూపరిపాలన కార్యాలయము తెలంగాణ కార్యాలయంలో పిర్యాదు : వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్



కౌడిపల్లి మేజర్ న్యూస్: ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత కౌడిపల్లి మండల అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని శుక్రవారం నాడు హైదరాబాద్ లోని నాంపల్లి గల ప్రధాన కమీషనరు భూపరిపాలన కార్యాలయము తెలంగాణ కార్యాలయంలో లోకేష్




కుమార్ అధికారికి లేనందున తన జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్ కు పిర్యాదు చేసినట్లు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో



ఇండ్లు లేని వారికి కేటాయించ గలరని ప్రార్థన.

కృతజ్ఞతలతో,


ఇట్లు
తమ విధేయుడు
(ఖాజీపేట రాజేందర్)
మాజీ సర్పంచ్ వెల్మకన్న
సెల్: 9849390054

27 JUN 2025
27-06-2025

ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారుల వద్ద మొర పెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాగా ఇటీవలే ఇదే అంశంపై నర్సాపూర్ అర్డిఓ మహిపాల్ కు కూడా వినతిపత్రం సమర్పించినట్లు కూడా ఈ సందర్భంగా వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తెలియజేశారు. స్పందించిన ప్రధాన కమీషనరు భూపరిపాలన కార్యాలయము తెలంగాణ అధికారి జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్ వెంటనే ఇట్టి విషయాన్ని పై అధికా రికి తెలియపరచి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగిందనీ వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు.

## అధికారులు మారిన... బోర్డు మారలేదు..?

మునిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్న చల్మెడ గ్రామంలో పంచాయతి కార్యదర్శి బదిలీ పై వెళ్లి సంవత్సరం గడుస్తున్న సూచక ఫోన్ నెంబర్ బోర్డులు మారడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. అవసరం ఉన్నప్పుడు ఎవ్వరికి ఫోన్ చేయాలో తెలియక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, సూచిక బోర్డులపై అధికారులు ఫోన్ నెంబర్ వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు కొరుతున్నారు. సంవత్సరాలు గడిచిన ఇప్పటికి అధికారులు బోర్డుపై నెంబర్ బదీలిపై వెళ్లిన ఫోన్ నెంబర్ లు మార్చి వారి స్థానంలో వచ్చిన అధికారుల పోన్ నెంబర్ వెంటనే ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలని కొరారు.



# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండల్ దమర్ గిద్ద గ్రామనికి చెందిన కార్యకర్త గైని నర్సప్ప అనారోగ్యం బీదర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న విషయం తెలుసుకొని శుక్రవారం హాస్పిటల్ కి వెల్లి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వారిని కోరారు అలాగే వారికీ మరియు కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యంగా ఉండాలని తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ గుండెరావ్ పాటిల్ మాజీ ఎంపిటిసి పండరి నాథ్ రావు పాటిల్ శ్రీకాంత్ స్వామి బస్వారాజ్ పాటిల్ మల్లికార్జున్ ప్రేమ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..



రామాయంపేట మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్(కె)గ్రామానికి చెందిన కుక్కుదు ఎల్లవ్వ కు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు ను అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసరాజేశం, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికుల ముందస్తు అరెస్టులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెక్రటరియేట్ వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా....

**- యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ మరాఠీ రామా గౌడ్**



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 29 నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ఎంతగానో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ మరాఠీ రామా గౌడ్ అన్నారు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 కంపెనీలు 1000 ఉద్యోగాలతో నర్సాపూర్ సాయి కృష్ణ గార్డెన్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువతీ యువకులు చదువుకున్న వారి సర్టిఫికెట్లతో హాజరై ఆయా కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొని నిరుద్యోగ యు-ంవత యువకులు ఉద్యోగాలు పొందాలని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మునిపల్లి : మండల పరిధిలోని పెద్దచెల్మెడ గ్రామానికి చెందిన బేగరి సంజీవులు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష దామోదర దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లారు. దీంతో మంత్రి కుమార్తె త్రిషమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్కల రాజు, పెద్దచెల్మెడ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడు మురళీ, సీనియర్ నాయకులు బాబుమియా, రాజు పటేల్, రాజు పంతులు, కృష్ణతదితరులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు, దామోదర్ కుమార్తె త్రిషమ్మకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బొల్లారంలో అంగరంగ వైభవంగా

## పూరి జగన్నాథుడి రథయాత్ర

● రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
● వేల సంఖ్యలో తరలివచ్చిన ఒరిస్సా వాసులు, జగన్నాథుడి భక్తులు ● అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పూరి జగన్నాథుడి విశ్వ ప్రసిద్ధ రథయాత్ర పురస్కరించుకుని.. బొల్లారం మున్సిపల్ పరిధిలో గల జగన్నాథుని ఆలయంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. రథయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేలాది భక్తుల జయ జయధ్వనుల మధ్య రథయాత్ర ప్రారంభమైంది.

ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన బొల్లారం మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు.

పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.అన్ని వర్గాల ప్రజల పండుగలను సమ ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వి. హనుమంత్ రెడ్డి, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

## – ఆరు టిప్పర్లను సీజ్ చేసిన తహసిల్దార్

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మండల కేంద్రమైన పెద్ద చెరువు నుండి టిప్పల ద్వారా అక్రమంగా గత మూడు రోజుల నుండి నల్లమట్టిని అనుమతి లేకుండా తరలిస్తున్నారు. శుక్రవారం గ్రామస్తులు రైతులు అడ్డుకొని చెరువులో నుండి స్థానిక రైతులు వారి వ్యవసాయం కొరకు నల్లబట్టిని పోయించుకొనుటకు ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ద్వారా అనుమతులు తీసుకొని ఇతర దూర ప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానిక గ్రామ రైతులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఆరు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అశోక్ తెలిపారు.



# పేదల ఇండ్ల కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## : నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : పేదలకు ఇల్లు కట్టుకోవాలని కల నెరవేరిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఏ ఒక్కరికి కూడా పేదవారికి ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇల్లు రావడంలో ప్రతి ఒక్క ఇల్లు లేని పేదవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు శుక్రవారం నాడు నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గొల్లపల్లి లింగాపూర్ అచ్చంపేట జాన్కంపేట్ చిప్పల్తుర్తి జక్కపల్లి నాగులపల్లి మూసాపేట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ మేఘమాల కిషన్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్ , బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు సురేష్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ మహేష్ రామా గౌడ్ భీమయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోండి.... ఎమ్మెల్యే కు వినతి

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని 1597 సర్వే నెంబర్లో బీడీ కార్మికులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీడీ కార్మికులు, ముదిరాజ్ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం ఆయన రామాయ0పేటకు వచ్చిన సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే తో మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని ప్రకటించడంతో అప్పట్లో శీలం సిద్ధారెడ్డి వద్ద రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పట్టాలు పొందడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వానికి ఇచ్చిన భూమిని రికార్డుల నుండి తొలగించకపోవడంతో సిద్ధారెడ్డి తో పాటు అతని కుమారుడు శీలం సుభాష్ రెడ్డి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ వారి నుండి లక్షలాది రూపాయలు తీసుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిపారు. దీంతోపాటు పెద్దమ్మ మల్లికార్జున దేవాలయాలకు అమ్మిన భూమిపై కూడా తమను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# కవితకు చంద్రబాబును విమర్శించే హక్కు లేదు

## : ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల రమేష్





సంగారెడ్డి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడిని విమర్శించే అర్హత లేదని మెదక్ పార్లమెంట్ టీడీపీ కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికారాన్ని కోల్పోయిన తర్వాత ప్రజల దృష్టిని మళ్లించేందుకు చిల్లర వ్యాఖ్యలు చేయడం బాధ్యతారహిత చర్య అని ఆరోపించారు.

"చంద్రబాబు నాయుడు కు హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను బహుమతిగా ఇచ్చారని మీరంటే, మీరు తినిన ఆంధ్ర బిర్యానీ, తిన్న రోజా వడ్డించిన రొయ్యల పులుసు గుర్తుకురావడం లేదా? అధికారంలో ఉన్నప్పుడు మీరు మీ కుటుంబంతో కలిసి అప్పటి ఏపీ సీఎం జగన్ నివాసంలో విందులు చేశారనే సంగతి మరచిపోవద్దు. అదే సమయంలో గోదావరి నీళ్లు కూడా ఇచ్చినది మీ కుటుంబమే" అని రమేష్ విమర్శించారు.

**తెలంగాణకు తీరని మచ్చ**

"కాళేశ్వరం పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన మీరు, అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి, తీహార్ జైలుకెళ్లారు. కేవలం మీరు చెప్పిన మాటల వల్లే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. అంతేగాకుండా ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారంలో ముఖ్య నాయకులు, జడ్జీలు, మీడియా ప్రతినిధుల కాల్స్ విందామా వినకూడదా అన్నట్టు మీరు వినిపిస్తున్న మాటలు, మీ అరాచక పాలనకు నిదర్శనం" అని మండిపడ్డారు.

**ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం**

" సీఎం చంద్రబాబు బన కచర్ల విషయంలో కూడా స్పష్టం చేశారు %-% రెండు రాష్ట్రాల హక్కులకు అన్యాయం జరగకుండా చూస్తామని చెప్పారు. కానీ మీరు మాత్రం తెలంగాణలో మళ్లీ అధికారం కోసమే ప్రాంతాల మధ్య వైషమ్యం రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. ప్రజలు మీ కుట్రలను చక్కగా అర్థం చేసుకుంటున్నారు. ఇది ఇక మీరు రాజకీయంగా వెనకబడుతున్న సంకేతం" అని రమేష్ వ్యాఖ్యానించారు.

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీ ఐ ఎస్సై

## మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా బృందం





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ సుమన్ కుమార్ ను ,ఎస్సై సోమేశ్వరి లను శుక్రవారం కొండాపూర్ జర్నలిస్టులు కలిసి పూల మొక్క ఇచ్చి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ జర్నలిస్టులకు మీ పూర్తి సహకారాలు ఉండాలని అన్నారు.అలాగే సీఐ ఎస్ఐలు మాట్లాడుతూ యువతకు గంజాయి డ్రగ్స్ పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని మత్తు పదార్థాలకు బానిస బారిన పడకుండా మీ పత్రికల ద్వారా యువతకు సందేశాలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

✦ 83 మంది లబ్ధిదారులకు 83 లక్షల 9 వేల 962 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ...

రామాయంపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే సూచించారు. శుక్రవారం సాయంత్రం రామాయంపేట పట్టణంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.. అందరి సహకారంతో మెదక్ నియోజకవర్గం ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.





రామాయంపేట మండలంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు 83 లక్షల 9 వేల 962 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్, గోపి, సిబ్బంది రోజా, సునీత, చంద్రకళ, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, రమేష్ రెడ్డి, సరపు యాదగిరి, గజవాడ నాగరాజు, deme యాదగిరి, చింతల స్వామి, చిలుక గంగాధర్, అల్లాడి వెంకటి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, రావి పల్లి అమర సేనా రెడ్డి, నాగులు, పిట్ల ప్రకాష్ , వినయ్ సాగర్, బైం కుమార్, వెంకట్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేద లందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు

✦ ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే జిల్లాలో సమర్థవతంగా నిర్వహించాలి..

✦ కమలాపూర్ లో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని కమలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను పరిశీలించడంతోపాటు గ్రామంలో విస్తృతంగా పర్యటించి పరిసరాలను ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో సంబంధిత మండల అధికారులతో కలిసి పరిశీలించారు.. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 9000 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం జరిగిందని అందులో 4500 గృహాలు గ్రౌండ్ చేయడం జరిగిందని కొన్ని ఇండ్లు పిల్లర్ స్థాయిలో ఉన్నాయని మిగతా లబ్ధిదారులందరూ తొందర్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.. బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి పంపిన వారం రోజుల్లోనే లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు.. ఇండ్లు నిర్మించుకున్న వారికి విడతలి వారిగా డబ్బులు వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుందన్నారు.. ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులు 400 నుండి 500 ఎస్ ఎఫ్ టీ లోపలే నిర్మించుకోవాలని అనుకున్న రేటులో ఐదు లక్షల రూపాయలతో ఇల్లు పూర్తవుతుందన్నారు.. గ్రామంలో తిరుగుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సీజనల్ వ్యాధులు నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు.. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.. పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని జనావాసాల మధ్య ఇక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని వ్యాధుల పరిస్థితులపై రోజువారీగా నివేదికలు తెప్పించుకొని పర్యవేక్షణ జరపాలని సూచించారు.. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి



ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.. జిల్లాలో ఈ సంవత్సరం నూతనంగా 5 వేలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేయడం జరిగిందన్నారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం విని విధాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీడీవో షాకిర్ అలీ.. తాసిల్దార్ శ్రీనివాస్.. ఆర్ ఐ రమేష్.. మాజీ సర్పంచ్ . నాయకులు కుంట్ల రాములు శ్రీనివాస్ గౌడ్ కుంట్ల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఉద్యోగుల భవిష్య నిధి పై ఈపీఎఫ్ఓ అవగాహన సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరైన ఈపీఎఫ్ఓ ఎన్ఫోర్స్మెంట్ అధికారి జి.శ్రీధర్ రావు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని మైలాన్ లాబరేటరీస్ పరిశ్రమలో నిధి ఆప్కే నికత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఈపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి జి.శ్రీధర్ రావు పారిశ్రామికవేత్తలకు నీది ఆప్కే నికత్ పై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. యజమానులు, ఉద్యోగులకు ఫిర్యాదుల పరిష్కార వేదిక అని, సమాచార మార్పిడి నెట్వర్క్ మాత్రమే కాకుండా, వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాల జిల్లా స్థాయి అధికారులతో సమాచార మార్పిడికి ఒక వేదిక కూడా అవుతుందన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి కి సంబంధించి ప్రతినెల 27వ తేదీన చేరుకునేలా చూడడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈఎస్ఐ మేనేజర్ నాగయ్య, ఇండస్ట్రియల్ మెంబర్ సెక్రటరీ రాయుడు, మైలాన్ హెచ్ఆర్ సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం 48.48 లక్షలు

పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల హుండీ ఆదాయం 48 లక్షల 48 వేల 340 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో ఈ లెక్కింపు కొనసాగింది. 60 రోజులకు గాను ఉండే లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు-పాయల సిబ్బంది సూర్య శ్రీనివాస్ శ్యామ్, ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ శర్మ బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు. ఉండి లెక్కింపు సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ పోలీసు సిబ్బంది తో తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

## ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు



కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందని మాందాపూర్ గ్రామంలో ఇల్లా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ కలలుగన్న ఇందిరమ్మ రాజ్యం ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతి నా పూర్తి చేసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రజిని. కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. కాంగ్రెస్ నాయకులు. లబ్ధిదారులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రేగోడు మేజర్ న్యూస్:పేదలకు సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని పిఏసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ అనిత రామ గౌడ్ లు అన్నారు. మండల కేంద్రమైన రేగోడులో శుక్రవారం పార్టీ శ్రేణులు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తో కలిసి లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, సీనియర్ నాయకులు తుల్జా రామ్ గౌడ్, రామా గౌడ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్, చీదరే కృష్ణ,బిజెపి మండల నాయకులు సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, హేమలత, లాలప్ప, దత్తు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది

## - అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు - గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే అరెస్టు చేస్తారా: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటే ఈరోజు శుక్రవారం నాడు ముందస్తుగా ఇంటి వద్దకు పోలీసులు వచ్చి గ్రామపంచాయతీ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కార్మికుల గురించి అడిగితే పోలీసులను పెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామంటే చలో హైదరాబాద్ వెళ్తామంటే ఇంటిదగ్గర ఉదయం ఆరు గంటలకు వచ్చి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన గ్రామ పంచాయతీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో పోరాటాలను ఉద్యమాలను ఆపలేరు అని అన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అయినా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, యూనియన్ నాయకులు సంజీవ్, శేఖర్, రాములు, నగేష్, మైపాల్, యాదమ్మ, అశోక్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: తోపాజీ అనంత కిషన్



సంగారెడ్డి మేజర్ న్యూస్ :తనపై చూపుతున్న అభిమానాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హోటల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ వర్గాలు తనపై చూపిన నమ్మకానికి తగిన విధంగా సేవలు అందించనున్నానని, త్వరలోనే తనకు పార్లమెంట్ ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశముందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు విద్యాసాగర్, కార్యదర్శి నామ భాస్కర్, కోశాధికారి భాస్కర్, వర్కింగ్ అధ్యక్షుడు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న

## తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ :నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మాసంపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గాబ్రెల్ కూతుర్లు కుమారుని నూతన వస్త్రధారణ కార్యక్రమం మాసంపల్లి కమిటీ హాల్ లో శుక్రవారం జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ కోఆప్షన్ సభ్యులు హాలీ సాయి రెడ్డి పోచయ్య బాలయ్య రూబెల్ జైపాల్ ఎల్లయ్య బంధుమిత్రుడు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిని

## విమర్శించే స్థాయి బిఆర్ఎస్ పార్టీకి లేదు : మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు

కౌడిపల్లి మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిని స్థాయి గురించి మాట్లాడి విమర్శించి హెచ్చరించడాన్ని ఖండిస్తున్నట్లు కౌడిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు అన్నారు. కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గేటు వద్ద శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు గురించి ఆవుల రాజు రెడ్డి చేసిన వ్యాఖ్యల పై బి అర్ ఎస్ పార్టీ చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన మండిపడ్డారు. బి అర్ ఎస్ పార్టీ రెండు పర్యాయాలు పరిపాలన ఎలాంటి పాలన అందించిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన ధ్వజమెత్తారు. నర్సాపూర్ తాలూకాలో ఏ గ్రామానికైన గ్రామ వెళ్లి అడుగుదామని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీలను అప్పులపాలు చేసిందని ధ్వజమెత్తారు.



ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాష, ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ బాలా గౌడ్ కొర్ర శ్రీను తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బృహత్ పట్టణ ప్రకృతి స్థలం పరిశీలించిన కమిషనర్ బి.కిషన్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పట్టణ ప్రకృతి వనం స్థలాన్ని బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ శుక్రవారం కార్యాలయ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెచ్ఎండిఏ సహకారంతో ప్రతిపాదించి, పారిశ్రామికవాడలో ప్రజల అవసరాలకు అనుగుణంగా బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఓ టి.నర్సింలు , మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్, దినేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు మార్కెట్ తిప్పలు




సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డిలోని భవానీ మందిర్ సమీపంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు మార్కెట్ స్థానికులకు నానా ఇబ్బందులు తెస్తోంది. రహదారిపైనే మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

ముఖ్యంగా తాళ్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రజలు ఈ రహదారినే ప్రధాన మార్గంగా వినియోగిస్తున్న కారణంగా ట్రాఫిక్ జామ్‌లు రోజువారీగా ఎదురవుతున్నాయి. బస్సులు, అంబులెన్సులు, ఇతర వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం మార్కెట్‌ను ఇతర ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్ ఎక్కువవుతోంది. మున్సిపల్ శాఖ తక్షణమే స్పందించి మరో స్థలం కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల

## ముందస్తు అరెస్ట్... విడుదల

పాపన్నపేట మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి గాను శుక్రవారం రోజు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయంకు కు తరలి వెళ్తున్న పంచాయతీ కార్మికులను పాపన్నపేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పాపన్నపేట పోలీసు స్టేషన్ కు



తరలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం కమిషనర్ ఆఫీస్ కు తరలి వెళ్లగా పోలీసులు అడ్డుకొని కార్మికులందరికీ అరెస్టు చేయడం దారుణమన్నారు.

# నూతన సిఐ ని సన్మానించిన

## బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు...



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా వచ్చినటువంటి వెంకటేశం ను కలిసిన మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా సిఐ ని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించడం జరిగింది. సిఐ కి బిఆర్ఎస్ మండల పార్టీ తరపున స్వాగతం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్ద గొల్ల నగేష్, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని చీమల్ పాడ్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తా%శీ% అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల హౌసింగ్ ఏఈ అంకుష్ పంచాయతీ సెక్రటరీ మాజీ సర్పంచులు యాదవ్ రెడ్డి సాల్మన్ సుభాష్ పటేల్. జ్ఞాన్ పాటిల్. నగేష్ యూత్ కాంగ్రెస్ మండలం ఉపాధ్యక్షులు. జమీల్ బీ.రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామాల పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సిండికేట్ ముసుగులో జోరుగా మట్టి మాఫియా

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో అక్రమార్కులు మట్టి మాఫియా పేరిట పంజా విసురుతున్నారు. గ్రామ శివారులోని సర్వేనెంబర్ 286లో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున టిప్పర్లలో శివానగర్లోని ఎల్ఈడి పార్క్ తదితర పరిశ్రమలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అర్ధరాత్రి సాగుతున్న ఈ వ్యవహారాన్ని అడ్డుకునేందుకు స్థానికులు ప్రయత్నించగా అక్రమార్కులు భయాందోళనకు గురి చేస్తున్నారని





వాపోతున్నారు. అక్రమ మట్టి మాఫియా వ్యాపారంపై రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున మట్టిని అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని వీరికి రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్థానికంగా జరుగుతున్న మట్టి మాఫియా వ్యాపారంపై తగు విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా బాయ్స్ హాస్టల్

## - స్థానికుల ఆవేదన

మేజర్ న్యూస్, సంగారెడ్డి: సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డులో ఉన్న వీరభద్రనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఓ బాయ్స్ హాస్టల్ నడుస్తుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా నివాస ప్రాంతంలో హాస్టల్ నిర్వహణ జరగడం పట్ల వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల సమాచారం మేరకు... నివాస గృహాన్ని హాస్టల్‌గా మార్చి, 50 మందికి పైగా విద్యార్థులను ఉంచుతున్నారు. దీంతో కాలనీలో రోజువారీ శబ్దాల విఘాతం, పారిశుధ్య సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు భయాందోళనతో కాలాన్ని గడుపుతున్నట్టు తెలిపారు. "ఇది నివాస ప్రాంతం. ఇక్కడ హాస్టల్‌కి అనుమతించకూడదు. పిల్లలు రాత్రిళ్లు శబ్దం చేస్తుంటే నిద్ర పట్టడం లేదు. బయటకు వెళ్తే కుటుంబ సభ్యులు భయపడుతున్నారు," అని ఓ మహిళ పేర్కొన్నారు. ఇప్పటికే ఈ హాస్టల్ పై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కాలనీవాసులు తక్షణమే హాస్టల్‌ను మూసివేయాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

ఇందుకోసం సంబంధిత అధికారులు స్పందించి, హాస్టల్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నివాస ప్రాంతాల్లో ఇలాంటి




వాణిజ్య కార్యకలాపాలకు మౌనంగా ఉండటం ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పుగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జగ్గారెడ్డి కుటుంబం

## పెళ్లి పత్రిక అందజేత



సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు హైదరాబాదులోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి కుమార్తె జయరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను సీఎం దంపతులకు కుటుంబ సభ్యులు అందజేశారు. వివాహ వేడుక ఆగస్టు 7న జరగనున్నట్లు తెలిసింది.

ఈ సమావేశానికి జగ్గారెడ్డితో పాటు ఆయన భార్య టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, కుమార్తె జయరెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి పత్రికను ఆత్మీయంగా స్వీకరించి, వివాహానికి ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ నాయకుల కుటుంబాల్లో పెళ్లిళ్లు జరగనున్న సందర్భంలో ముఖ్య నేతల మధ్య ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# కటకటాల పాలైన బైక్ చోరీ దొంగలు

## కేసు చేదించిన పోలీసులను అభినందించిన సిఐ ఎం.రవీందర్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని కిష్టయ్య పల్లి ఎక్స్ రోడ్డు వద్ద బొల్లారం పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఆటోలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా గడ్డపోతారని నుంచి కృష్ణయ్యపల్లి వైపుకు వెళుతూ పోలీసుల కంటపడ్డారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అసలు విషయం విచారించారు. దుండిగల్, సూరారం, నర్సాపూర్, బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ముగ్గురి వ్యక్తులపై బైకు దొంగతనాల కేసులు నమోదైనట్లు పోలీసులు విచారణ లో గుర్తించారు. మెత్తం తొమ్మిది బైకులను షేక్ ఫక్రుద్దీన్, మీనంపల్లి జగన్, బోరంపేట రాకేష్ దొంగతనం చేసినట్లుగా తెలుసుకున్నారు. దొంగతనం చేసిన బైకుల్లో కొన్నింటిని మహమ్మద్ రియాజ్ అనే వ్యక్తికి విక్రయించారు. మరికొన్ని బైకులను సమయం చూసి అమ్మేందుకు పథకం వేసుకున్నారు. ఎస్ఐ కృష్ణారెడ్డి సిబ్బందితో ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 9 బైకులతో పాటు ఓ ఆటో TS342125 ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి వారిని సంగారెడ్డి కోర్టులో హాజరు పరిచారు. కేసును చేదించిన ఎస్సై కృష్ణారెడ్డి బృందాన్ని సిఐ ఎం. రవీందర్ రెడ్డి మీడియా ముందు వివరాలు వెల్లడించి రివార్డుతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దశరథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.